"మధురమైన పిల్లలూ - మీకు ఇంట్లో కూర్చుని ఉండగానే భగవంతుడైన తండ్రి లభించారు, కావున మీరు అపారమైన సంతోషములో ఉండాలి, వికారాలకు వశమై సంతోషాన్ని అణచి వేయకూడదు"

ప్రశ్న:- పిల్లలైన మీలో లక్కీ అని ఎవరిని అంటారు మరియు అన్ లక్కీ అని ఎవరిని అంటారు?

జవాబు:- ఎవరైతే చాలామందిని తమ సమానముగా తయారుచేసే సేవను చేస్తారో, అందరికీ సుఖాన్ని ఇస్తారో, వారు లక్కీ మరియు ఎవరైతే కేవలం నిద్రిస్తారు మరియు తింటూ ఉంటారో, వారు అన్ లక్కీ, వారు ఒకరికొకరు దుఃఖాన్ని ఇచ్చుకుంటూ ఉంటారు. పురుషార్థములో లోపము ఉండడము వలనే అన్ లక్కీ అయిపోతారు.

ప్రశ్న:- ఏ పిల్లల మూడవ నేత్రం యొక్క ఆపరేషన్ సక్సెస్ ఫుల్ అవుతుందో, వారి గుర్తులేముంటాయి?

జవాబు:- వారు మాయ యొక్క తుఫానులలో ఘడియ-ఘడియ పడిపోరు, ఎదురుదెబ్బలు తినరు. వారిది దైవీ నడవడిక ఉంటుంది. ధారణ మంచిగా ఉంటుంది.

పాట:- ఆకాశ సింహాసనాన్ని వదిలి రండి...(చోడ్ భీ దే ఆకాశ్ సింహాసన్...)

ఓంశాంతి. శివ భగవానువాచ లేదా గీతా భగవంతుడైన శివ భగవానువాచ అని ఇలా కూడా అనవచ్చు. గీత యొక్క పేరును తీసుకోవడము జరుగుతుంది ఎందుకంటే గీతయే ఖండితము చేయబడింది. మొత్తం అంతా దీని పైనే ఆధారపడి ఉంది, గీతను సాకార దేవత అయిన శ్రీకృష్ణుడు వినిపించలేదు అనగా శ్రీకృష్ణుడు రాజయోగాన్ని నేర్పించలేదు లేక శ్రీకృష్ణుని ద్వారా ఆది సనాతన దేవీ-దేవతా ధర్మం యొక్క స్థాపన జరగలేదు. శ్రీకృష్ణుడిని నిరాకార భగవంతుడు అనైతే అనలేరు. శ్రీకృష్ణుని చిత్రమే వేరు. నిరాకారుని రూపము వేరు, వారు పరమ ఆత్మ. వారికి ఏ శరీరము లేదు. ఓ భగవంతుడా, రూపాన్ని మార్చుకొని రండి అనే పిలుస్తారు. వారేమీ జంతువు యొక్క రూపాన్ని ధరించరు. మనుష్యులైతే జంతువు యొక్క రూపాన్ని కూడా చూపించారు. తాబేలు, చేప అవతారము, వరాహ అవతారము... కానీ వారు స్వయంగా చెప్తారు, నేను ఈ రూపాలను ధరించనే లేదు. నేనైతే కొత్త సృష్టిని రచించాలి. శ్రీకృష్ణుడు సృష్టిని రచించేది లేదు. బ్రాహ్మణ కులాన్ని రచించేవారు బ్రహ్మా. బ్రహ్మాకు మరియు శ్రీకృష్ణుడికి చాలా తేడా ఉంది. బ్రహ్మా ముఖము ద్వారా బ్రాహ్మణులు రచించబడ్డారు. శ్రీకృష్ణుని ముఖము ద్వారా దేవతలు రచించబడ్డారు అని - ఈ విధంగా అయితే ఎక్కడా కూడా రాసి లేదు. ఇప్పుడు పిల్లలైన మీకు తెలుసు, నిరాకార పరమాత్మ సాకారములోకి వచ్చి ఆత్మలకు జ్ఞానాన్ని ఇస్తారని బుద్ధిలో ఈ విధంగా ఉన్నవారు ప్రపంచములో ఎవ్వరూ లేరు. జ్ఞానాన్ని తీసుకునేవారు కూడా ఆత్మనే మరియు ఇచ్చేవారు కూడా ఆత్మనే. ఇప్పుడు అర్ధకల్పం నుండి భిన్న-భిన్న రూపాలతో మాత-పితలు, గురువులు, పండితులు మొదలైన దేహధారులందరూ ఒకరికొకరు ఏదో ఒక మతాన్ని ఇస్తూ వచ్చారు. ఇప్పుడు ఈ సమయంలో త్వమేవ మాతాశ్చ పితా... దీనిపై అర్థం చేయించడం జరుగుతుంది. ఈ మహిమ ఒక్కరి కోసమే అంటూ ఉంటారు. తండ్రి అంటారు, మీ లౌకిక తల్లిదండ్రులు, బంధువులు, గురువులు, పండితులు, మొదలైనవారు ఎవరైతే ఉన్నారో, వారందరి మతాన్ని విడిచిపెట్టండి. నేనే వచ్చి మీకు తండ్రి, టీచరు, గురువు, బంధువు మొదలైనవారిగా అవుతాను. నా మతములో అందరి మతము ఇమిడి ఉంది, అందుకే నా ఒక్కరి మతముపై నడుచుకోవడం మంచిది. పరమపిత పరమాత్మ తప్పకుండా ఇప్పుడే మతాన్ని ఇస్తారు కదా. ఇక్కడ పరమ ఆత్మ ఆత్మలైన మీ అందరికీ మతాన్ని ఇస్తారు మరియు వారందరూ మనుష్య మతాన్ని ఇస్తారు. వాస్తవానికి వారు కూడా ఆత్మలే, ఇంద్రియాల ద్వారా మతాన్ని ఇస్తారు, కానీ మనుష్యులు నామ, రూపాలలో చిక్కుకొని ఉన్నారు కావున ఈ రహస్యము వారికి తెలియదు. ఎలాగైతే బుద్ధుడు నిర్వాణము చెందారు అని అంటారు. ఇప్పుడు బుద్ధుడు అన్నదైతే శరీరం యొక్క పేరు అయ్యింది. ఆ శరీరమైతే ఎక్కడికీ వెళ్ళదు లేదా ఫలానావారు వైకుంఠానికి వెళ్ళారని అంటారు, వారు శరీరం యొక్క పేరును తీసుకుంటారు. ఆ శరీరాన్ని విడిచిపెట్టి వారి ఆత్మ వెళ్ళిపోయిందని ఈ విధంగా అనరు. ఆ విధంగా ఎవరూ వెళ్ళనే వెళ్ళరు. మీరు అర్థం చేసుకున్నారు, ఆత్మయే స్వర్గములోకి వెళ్ళాలి. ఆత్మ ఏమీ స్వర్గము నుండి ఇక్కడకు రాదు, అందరూ పరంధామం నుండి వస్తారు. ఈ జ్ఞానం పిల్లలైన మీ బుద్ధిలో ఉంది. మీకు తెలుసు, ఈ సృష్టి పైన మొదట దేవీ-దేవతల ఆత్మలు ఉండేవి, వారు సత్యయుగములో పాత్రను అభినయించారు. మీ బుద్ధిలో ఆత్మ మరియు పరమాత్మ యొక్క పూర్తి పరిచయం ఉంది. మీరు ఘడియ-ఘడియ మర్చిపోతారు, దేహాభిమానంలోకి వచ్చేస్తారు, పూర్తి రీతిలో ఎవరి ద్వారా శ్రమ జరగడం లేదు. మాయ ఎటువంటిదంటే అది పురుషార్థం చేయనివ్వదు.

స్వయమే సోమరులుగా ఉన్నట్లయితే మాయ ఇంకా సోమరులుగా చేసేస్తుంది. విశ్వానికి యజమాని స్వయంగా కూర్చుని చదివిస్తారు, వారి ద్వారా తల్లి-తండ్రి, బంధువు, సఖుడు, గురువు మొదలైన అన్ని సంబంధాల శక్తి వచ్చేస్తుంది. ఈ మహిమ ఒక్క నిరాకారుడైన పరమాత్మకే ఉంటుంది, కానీ మనుష్యులు అర్థం చేసుకోరు. లక్ష్మి-నారాయణులు మొదలైనవారందరి ఎదురుగా వెళ్ళి మహిమను పాడుతూ ఉంటారు.

మీకు తెలుసు, ఆత్మలమైన మనం 84 జన్మల చక్రాన్ని తిరిగి వచ్చాము. ఇప్పుడు ఇది అంతిమ జన్మ. ఇది ఘడియ-ఘడియ బుద్ధిలో గుర్తుండాలి. ఈ జ్ఞానం చాలా సంతోషకరమైనది. ఇటువంటి అనంతమైన తండ్రి స్వయం పిల్లలైన మీకు తప్ప ఇంకెవ్వరికీ లభించరు. వివేకం కూడా చెప్తుంది, పరమపిత పరమాత్మకు ఎవరైతే పిల్లలుగా అయ్యారో, వారి సంతోషానికి అవధులు ఉండకూడదు. కానీ లోభం, మోహం మొదలైన వికారాలు రావడం వలన సంతోషాన్ని అణచివేస్తాయి. ఈ వికారాలే మొత్తం ప్రపంచం యొక్క సంతోషాన్ని అణచి వేసాయి. మీకైతే ఇంట్లో కూర్చుని ఉండగానే తండ్రి వచ్చి లభించారు. భారత్ లో వచ్చారు. భారతవాసులకైతే భారత్ యే ఇల్లు కదా. కానీ రావడమైతే తప్పకుండా ఒక్క ఇంట్లోకే వస్తారు. ఇంటింటికీ వస్తారని అయితే కాదు. అలా అయితే సర్వవ్యాపి అయినట్లు. వారైతే తప్పకుండా వస్తారు, వచ్చి పతితులను పావనంగా చేస్తారు. ప్రపంచంవారైతే శ్రీకృష్ణుడు వస్తారని భావిస్తారు. కానీ పరమపిత పరమాత్మ వచ్చి ఉన్నారు, వారు పతిత-పావనుడు, జ్ఞాన సాగరుడు, వారి పేరు వాస్తవానికి రుద్రుడు. ఇది అతి పెద్ద పొరపాటు. ఎప్పుడైతే ఆ అనంతమైన తండ్రి మొత్తం సృష్టికి రచయిత అని అర్థం చేసుకుంటారో, అప్పుడు సంతోషం యొక్క పాదరసం ఎక్కుతుంది. అటువంటి తండ్రి ద్వారానైతే తప్పకుండా వారసత్వం లభిస్తుంది. శ్రీకృష్ణుని ద్వారానైతే వారసత్వం లభించదు. ఈ విషయాల పైన కూడా ఎవ్వరి బుద్ధి నడవదు. ప్రపంచమైతే మొత్తం శూద్ర సంప్రదాయముగా ఉంది. బ్రాహ్మణులుగా కూడా కేవలం నామమాత్రంగా ఉన్నారు. బ్రాహ్మణులైన మీరు ఎప్పుడైతే విచార సాగర మంథనం చేస్తారో, అప్పుడు ఇతరులకు కూడా పరిచయము ఇవ్వగలరు. శ్రీకృష్ణుడైతే అందరికీ తెలుసు. కేవలం కొందరు అంటారు, రాధే-కృష్ణులు స్వర్గానికి చెందినవారు అని, కొందరు మళ్ళీ ద్వాపరములోకి తోసేస్తారు, ఇది కూడా తికమకపరిచారు. ఈశ్వరుడైతే జ్ఞాన సాగరుడు. ఈశ్వరీయ సంప్రదాయులైన మీలోనే జ్ఞానం రాగలదు. ఆసురీ సంప్రదాయములో జ్ఞానం ఎక్కడి నుండి వచ్చింది? పతిత-పావనుడు అని అయితే పాడుతారు కూడా... కానీ స్వయాన్ని పతితులమని భావించరు. స్వర్గము గురించైతే అసలు తెలియనే తెలియదు. కేవలం నామమాత్రంగా అంటారు, దేవతలు స్వర్గవాసులు అని కూడా అర్థం చేసుకోరు. మీరు ఎప్పుడైతే అర్థం చేయిస్తారో, అప్పుడు కళ్ళు తెరుచుకుంటాయి. మాయ కళ్ళనే మూసేసింది. ప్రాచీన భారత్ స్వర్గముగా ఉండేది. లక్ష్మి-నారాయణుల రాజ్యం ఉండేదని కూడా తెలియదు. మనం కూడా ఒకప్పుడు అంగీకరించేవారము కాదు. ఇతర ధర్మాలైతే తర్వాత వచ్చాయని అర్థం చేసుకోగలరు. దేవతలు ఉన్న సమయంలో ఈ ధర్మాలు లేవు. కావున తప్పకుండా అక్కడ సుఖమే సుఖం ఉంటుంది. తండ్రి పిల్లలను సుఖము కోసమే రచిస్తారు. సుఖము, దుఃఖము రెండింటినీ ఇస్తారని కాదు. లౌకిక తండ్రి కూడా పుత్రుడిని కోరుకుంటున్నాడు అంటే వారికి ధన సంపదను ఇవ్వడము కోసమే, అంతేకానీ దుఃఖాన్ని ఇవ్వడము కోసము కాదు. ఇదైతే మనం ఇప్పుడే అర్థం చేసుకున్నాము, ద్వాపరము నుండి మొదలుకొని లౌకిక తండ్రి కూడా దుఃఖాన్నే ఇస్తూ వచ్చారు. సత్య, త్రేతా యుగాలలోనైతే దుఃఖము ఇవ్వరు. ఇక్కడ తల్లి-తండ్రి అయితే చాలా ప్రేమిస్తారు, కానీ మళ్ళీ వారిని కామ ఖడ్గంలోకి కింద పడేస్తారు. అప్పుడు దుఃఖము మొదలవుతుంది. సత్యయుగములోనైతే అలా ఉండదు. అక్కడైతే దుఃఖము యొక్క విషయమే ఉండదు. ఇవి తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మీలో కూడా నంబరువారుగా అర్థం చేసుకుంటారు. మీకు ఈ జ్ఞాన యోగాల ద్వారా ఆపరేషన్ జరుగుతుంది. కానీ కొందరిది సక్సెస్ ఫుల్ అవుతుంది, కొందరిది అవ్వదు. ఎలాగైతే కళ్ళ ఆపరేషన్ చేయించుకున్నప్పుడు కొందరివి నయమైపోతాయి, కొందరిలో కొంచెం లోపం ఉండిపోతుంది, కొందరి కళ్ళు పూర్తిగా పాడైపోతాయి. మీకు కూడా ఇప్పుడు జ్ఞానమనే మూడవ నేత్రము లభిస్తుంది. అప్పుడు బుద్ధి రూపీ నేత్రం తెరుచుకుంటుంది, కావున మంచి పురుషార్థం చేయడం మొదలుపెడతారు. కొందరిది పూర్తిగా తెరుచుకోదు, ధారణ జరగదు, దైవీ నడవడిక కూడా ఉండదు. మాయ తుఫానులలో ఘడియ-ఘడియ పడిపోతూ ఉంటారు. ఒక వైపు 21 జన్మల సుఖాన్ని ఇచ్చే ఉస్తాదు, ఇంకొక వైపు దుఃఖాన్ని ఇచ్చే రావణుడు. వారిని కూడా ఉస్తాదు అని అంటారు. తండ్రి అంటారు, నేనైతే ఎవరికీ దుఃఖాన్ని ఇవ్వను. నేనైతే సుఖాన్ని ఇవ్వడములో ప్రసిద్ధమైనవాడిని. సత్య, త్రేతాయుగాలలో అందరూ సుఖీగా ఉంటారు, సుఖాన్ని ఇచ్చేవారు వేరుగా ఉన్నారు. రావణ రాజ్యం ఎప్పటి నుండి ఆరంభమవుతుంది అన్నది కూడా ఎవరికీ తెలియదు. అర్ధకల్పం రామరాజ్యము, అర్ధకల్పం రావణరాజ్యము. ఇది రామ రాజ్యం మరియు రావణ రాజ్యం యొక్క కథ. కానీ ఇది కూడా ఎవరి బుద్ధిలోనైనా కష్టం మీద కూర్చుంటుంది. కొందరైతే పూర్తిగా శిథిలావస్థలో ఉన్నారు, వారేమీ అర్థం చేసుకోరు. ఎంతగా మనుష్యులు చదువుకుంటారో, అంతగా మ్యానర్స్ కూడా

వస్తాయి. టీవి ఉంటుంది. మనది గుప్తమైన టీవి. ఆంతరికమైన నారాయణీ నషా ఎక్కి ఉన్నట్లయితే వర్ణన కూడా చేస్తారు, ఇతరులకు అర్థం చేయిస్తారు. ఈ చదువు అయితే రాజులకే రాజులుగా చేసేటువంటిది. కాంగ్రెస్ వారైతే రాజుల పేరు విని పేడెక్కిపోతారు ఎందుకంటే చివర్లోని రాజులైతే విలాసవంతులుగా అయిపోయారు. కానీ ఇది మర్చిపోయారు - ఆది సనాతన దేవీ-దేవతలు రాజా-రాణులుగా ఉండేవారు. ఇప్పుడు మీరు మళ్ళీ తండ్రి నుండి శక్తిని తీసుకొని 21 తరాల రాజ్య భాగ్యాన్ని తీసుకోండి. ఈ సత్య నారాయణ కథ అయితే ప్రసిద్ధమైనది. కానీ విద్వాంసులు, ఆచార్యులకు కూడా తెలియదు. గీతకు ఎంత ఆడంబరాన్ని తయారుచేసారు. లక్షలమంది వింటారు, కానీ ఏమీ అర్థం చేసుకోరు. ఇప్పుడు పాపం వీరిని ఎవరు మేల్కొలపాలి. ఇది పిల్లలైన మీ పని. కానీ ఇతరులను మేల్కొలపగలిగే పిల్లలు చాలా కొద్దిమందే ఉన్నారు, ఎవరు ఎంతగా తమ సమానముగా తయారుచేస్తారో, అంతగా పదవి కూడా ఉన్నతమైనది పొందుతారు. తండ్రి అంటారు, గడిచినదేదో గడిచిపోయింది, చూడండి, డ్రామాలో ఈ విధంగా ఉంది. ఇక ముందు కోసం పురుషార్థం చేయండి. మీ చార్టును చూసుకోండి - ఇంత సమయంలో ఏం ధారణ చేసాను? అని. కొందరు 25-30 సంవత్సరాలవారు ఉన్నారు. కొందరు ఒక నెల, కొందరు 7 రోజుల పిల్లలు ఉన్నారు. కానీ 15-20 సంవత్సరాలవారి కన్నా ముందుకు వెళ్తున్నారు. అద్భుతము కదా. మాయ చాలా శక్తివంతమైనది అని అయినా అంటారు లేదా డ్రామా పైన పెడతారు. కానీ డ్రామాపై పెట్టడము వలన పురుషార్థం చల్లబడిపోతుంది. మా భాగ్యములో లేదని భావిస్తారు.

మీరందరూ లక్కీ సితారలు. మిమ్మల్ని పైనున్న తారలతో పోల్చడము జరుగుతుంది. మీరు సృష్టికి సితారలు. అవైతే కేవలం ప్రకాశాన్ని ఇస్తాయి. మీరైతే మనుష్యులను మేల్కొలిపే సేవను చేస్తారు. దుఃఖితులను సుఖీగా తయారుచేస్తారు. మనుష్యులు ఈ సితారలను నక్షత్ర దేవతలు అని అంటారు, సత్యమైన దేవతలుగానైతే మీరు అవుతారు. ఆ సితారలను దేవతలు అని అంటారు ఎందుకంటే అవి పైన ఉంటాయి. కానీ దేవతలేమీ పైన ఉండరు. ఉండడమైతే ఈ సృష్టిలోనే ఉంటారు కానీ తప్పకుండా మనుష్యుల కన్నా ఉన్నతమైనవారు. అందరికీ సుఖాన్ని ఇస్తారు, ఎవరైతే ఒకరికొకరు దుఃఖాన్ని ఇస్తారో, వారిని ఏమైనా లక్కీ సితారలు అని అంటారా. లక్కీ మరియు అన్ లక్కీ ఈ సమయంలోనే ఉంటారు. ఎవరైతే తమ సమానముగా తయారుచేస్తారో, వారిని లక్కీ అని అంటారు. ఎవరైతే కేవలం నిద్రిస్తారో మరియు తింటూ ఉంటారో వారిని అన్ లక్కీ అని అంటారు. స్కూల్లో కూడా ఇలా ఉంటారు. ఇది కూడా చదువు. బుద్ధిని ఉపయోగించవలసి ఉంటుంది. రాధే-కృష్ణులను 16 కళలు కలిగిన లక్కీ అని అంటారు. రామ-సీతలకు రెండు కళలు తగ్గిపోయాయి. అందరికన్నా నంబరువన్ లక్కీ లక్ష్మీ-నారాయణులు. వారు కూడా ఈ చదువు ద్వారా ఈ విధంగా తయారయ్యారు. పురుషార్థములో లోపము చేయడము వలన అన్ లక్కీగా అయిపోతారు. మిమ్మల్ని అయితే తండ్రి స్వయంగా చదివిస్తున్నారు. విద్యార్థులైన మీరే గోప-గోపికలు. వాస్తవానికి ఈ పదము సత్యయుగము నుండి వెలువడింది. అక్కడ రాకుమారులు, రాకుమారీలు ఆట పాటలు ఆడుతూ ఉంటారు కావున గోప గోపికలు అన్న ప్రియమైన పేరును పెట్టారు. శ్రీకృష్ణుడితో చూపిస్తారు. పెద్దవారయ్యాక గోప గోపికలు అని అనడం జరగదు. అందరూ రాకుమారులే ఉంటారు కదా. దాస దాసీలతో గానీ లేక బయట గ్రామానికి చెందినవారితో అయితే ఆడుకోరు. మహలులోకి బయటివారు రాలేరు. శ్రీకృష్ణుడు బయట యమునా మొదలైనవాటి వద్దకు వెళ్ళరు. తమ మహలు లోపలే ఆడుకుంటారు. భాగవతములోనైతే చాలా వ్యర్థమైన విషయాలను రాసేసారు. కుండలు పగులగొట్టడము మొదలైనవేవీ జరగలేదు. అక్కడైతే చాలా నియమాలు ఉంటాయి. కావున తండ్రి ఎంతగా అర్థం చేయిస్తారు, శ్రీమతముపై నడుచుకోండి అని అంటారు. ఈ సమయంలో మీకు సుఖమే సుఖము లభిస్తుంది. వారికి ఎంత మహిమ ఉంది. అందరి దుఃఖాలను క్యాన్సల్ చేయించి అందరికీ సుఖాన్ని ఇస్తారు. నన్నొక్కరినే స్మృతి చేయండి అని అంటారు. ఈ తండ్రి వచ్చి చదివించకపోతే మనం ఏం చదువుకోగలము? చదువుకోలేము. వీరు అతి ప్రియమైన తండ్రి. అన్నింటికన్నా మంచి మతాన్ని ఇస్తారు - మన్మనాభవ. నన్ను స్మృతి చేయండి. స్వర్గాన్ని స్మృతి చేయండి, చక్రాన్ని స్మృతి చేయండి. ఇందులో మొత్తం జ్ఞానం వచ్చేస్తుంది. వారైతే కేవలం విష్ణువుకు స్వదర్శన చక్రాన్ని చూపిస్తారు, కానీ అర్థమే తెలియదు. ఇప్పుడు మనకు తెలుసు, శంఖము జ్ఞానానికి సంబంధించినది, దానిని నిరాకారుడైన తండ్రి ఇస్తారు. విష్ణువు ఏమైనా ఇస్తారా. మనుష్యులకే ఇస్తారు. వారు మళ్ళీ దేవతలుగా లేక విష్ణువుగా అవుతారు. ఎంత మధురమైన జ్ఞానము. కావున ఎంత సంతోషముతో తండ్రిని స్మృతి చేయాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన, సికీలధే బ్రాహ్మణ కుల భూషణులైన స్వదర్శన చక్రధారీ పిల్లలకు ప్రియస్మృతులు. కానీ పిల్లలు స్వదర్శన చక్రాన్ని చాలా తక్కువగా తిప్పుతున్నారు. కొందరు ఏ మాత్రము తిప్పడం లేదు. తండ్రి అయితే రోజు స్వదర్శన చక్రధారీ పిల్లలూ... అని అంటారు. ఇది కూడా ఆశీర్వాదము లభిస్తుంది. అచ్ఛా - మధురాతి-మధురమైన

ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఒక్క తండ్రి మతములో తండ్రి, టీచరు, గురువు, బంధువు మొదలైనవారందరి మతాలు ఇమిడి ఉన్నాయి, అందుకే వారి మతముపైనే నడుచుకోవాలి. మనుష్య మతముపై కాదు.

2. గడిచినదేదో గడిచిపోయింది అని పురుషార్థములో ముందుకు వెళ్ళాలి. డ్రామా అని అంటూ చల్లబడిపోకూడదు. తమ సమానముగా తయారుచేసే సేవ చేయాలి.

వరదానము:- శాంతి యొక్క శక్తి ద్వారా సర్వులను ఆకర్షితం చేసే మాస్టర్ శాంతి దేవా భవ

ఎలాగైతే వాణి ద్వారా సేవ చేసే పద్ధతి వచ్చేసిందో అలాగే ఇప్పుడు శాంతి బాణాన్ని వేయండి, ఈ శాంతి యొక్క శక్తి ద్వారా ఇసుకలో కూడా పచ్చదనాన్ని తీసుకురాగలరు. ఎంత కఠినమైన పర్వతమైనా సరే, దాని నుండి కూడా నీటిని తీయగలరు. ఈ శాంతి యొక్క మహాన్ శక్తిని సంకల్పం, మాట మరియు కర్మలలో ప్రాక్టికల్ లోకి తీసుకురండి, అప్పుడు మాస్టర్ శాంతి దేవాగా అయిపోతారు. అప్పుడు శాంతి కిరణాలు విశ్వంలోని సర్వాత్మలను శాంతి యొక్క అనుభూతి వైపుకు ఆకర్షిస్తాయి మరియు మీరు శాంతి యొక్క అయస్కాంతాలుగా అవుతారు.

స్లోగన్:- ఆత్మాభిమాని స్థితి యొక్క వ్రతాన్ని ధారణ చేసినట్లయితే వృత్తులు పరివర్తన చెందుతాయి.